బాలనీల ద్విపద శతకము

శ్రీరస్తు.

బాలనీతి ద్విపద శతకము.



ఇది

చిల్లరిగె యోగానంద కవివిరచితము.



పబ్లిషర్సు,

రామా అండ్ కో.

హెడ్డాఫీసు—ఏలూరు, కృష్ణాజిల్లా

బ్రాంచి:—శర్లపాడు, నెల్లూరుజిల్లా.

మొదటికూర్పు

ఏలూరు

రామాముద్రాక్షరశాలయందు ముద్రింపంబడియె.

1916 జనవరి.

 [వెల 1 అ.

ఆరోగ్యబోధిని

ఈపుస్తకమునందు వ్యాధులు యెట్లు కలుగుచున్నవో వానిని గురించియు, వ్యాధులు కలుగకుండ శరీరమును కాపాడు కొనుటయెట్లో దానినిగురించియు, గాలి, నీరు, ఆహారము, గృహము, దేహపరిశ్రమ, స్నానము, నిద్ర, శీతోష్ణములు, మితము యీవిషయములను విపులముగ నూతనబోధనాపద్ధతుల ననుసరించి ఉపాధ్యాయులకును, బాలురకును యుపయుక్తముగనుండునటుల శ్రీ డైరెక్టరుగారివారి ఉత్తరువును పొంది కృష్ణాజిల్లా యర్నగూడెము రేంజి సబ్ అసిస్టెంటు ఇనస్పెక్టరు గారగు మ. రా. రా. శిష్ట్లా గోపాలము బి. యె. యల్. టి. గారిచే వ్రాయబడినది. వెల 0—3—0.

ఎలిమెంటరి పాఠశాలలకొఱకు నూతనస్కీముననుసరించిన సిలబసులు.

ఇది కృష్ణాజిల్లా అసిస్టెంటు ఇనస్పెక్టరుగారిచే వ్రాయబడినది.

వెల 0—1—0.

దొరకువారు— రాఘవా అండ్ కో.,

[illegible], కృష్ణాజిల్లా.

[illegible]

పీఠిక.



ఇప్పటికి సవ్యాకరణపద్యలను ప్రకాశము [illegible] శతక ముకుందక పుస్తకమునివారిలో వ్రాసియుంచితిని. అది [illegible] పండితులలో [illegible] ఖ్యాతి దక్కినది. అందులకు [illegible] పద్యములు మూడు నాలుగు శతకములకు సరిపోయి [illegible], మొదటి రెండు శతకములను [illegible] ద్వితీయ [illegible] ముద్రించితిని.

ఇంకను నవరసాలున్న యుత్తమ [illegible] పద్యములను [illegible] కోరుచున్నాను.

1—1—16
[illegible],
కృష్ణా జిల్లా.

ఇట్లు విద్వజ్జనవిధేయుడు,
చిల్లరిగె యోగానందయ్య
స్థానిక [illegible].



బాలనీతి ద్విపద శతకము.



దేవస్తుతి.

కనుటకు వినుటకుఁ - గనులవీనులను
మనకొసంగిన దేవు - మఱవరాదెపుడు.

క్రమపద్ధతి. 8

ఎల్లప్పుడిది మది - నెమరుఁబోకు
తెల్లవారకమున్న - తెలియుము నిద్ర. 2

నిదుర మేల్కొనఁగానె - నీ పాఠములను
మొదటి పాఠము సేయ - బుద్ధికిఁబట్టు. 3

ప్రొద్దుపొడవకుండఁ - బోమ్ము గ్రీల్లునకు
వద్ది చెమ్మటపుట్టఁ - జలతానమాడు. 4

ప్రొద్దున నే లేచి - మొగము కడుగుట
మొదలగు పనులెల్ల - మొగిఁజేయవలయు. 5

తానమాడిన వెనుక - ధవళవస్త్రములఁ
బూనికతోఁ గట్టి - బొట్టుంచుకొనుము. 6

బడిపిల్లలు దయానఁ - ద్వరలోన యేఱుగు
కుడుపు గుడిచి బోవ - గుశలమా బడిని. 7

బోసేయకున్న చో - బోధ బాలురకుఁ
గాసంత మది కెక్కఁ - గాఁబోదు సుమ్మి. 8

బడివేళ నెప్డుఁ - దప్పక హాజరగుము
గడియ మించితివేని - గడు నష్టపడెదు. 9

మంచినడత.

తల్లిదండ్రులమాట- దప్పకుమప్ప
చెల్లెండ్రపైఁ బ్రేమఁ- జిత్తమందుంచి 10
అన్నదమ్ములమీఁద నాపేక్షనిలుపు
మెన్నఁడువారల- కెగ్గుసేయకుము. 11
ఇంటికేవారైన- నేతెంచినపుడు
తంటమాటలనాడఁ- దగదువారలను. 12
బిచ్చగాండ్రనుజూచి- వెక్కిరింపకుము
ముచ్చిలువారితోఁ- బోకుస్నేహింప. 13
అల్లరిమూఁకతో- నాటలాడకుము
చెల్లదునీకది- చెఱుపుగల్గించు. 14
పెద్దవారలఁజూచి- ప్రియముగఁబల్కు
వొద్దికతోదండ- మొదవినపిదప. 15
ధరఁదలిదండ్రులే- దైవాలుమనకు
గరుణతోఁజిన్నప్డు- కాచిరెవ్వరు. 16
తనసహోదరులతోఁ- దక్కినవార
లెనగారుదయతోడ- నేలంగభువిని. 17
కొట్టుచుఁదిట్టుచు- గోపించుచున్నఁ
జుట్టాలకంటెను- సోదరుల్మేలు 18

చదువు నలవడువిధులు. 20

సెలవుకాలమునందుఁ- జెడదిరుగకుము
కలపాఠములనెల్ల- గట్టిగాఁజదువు. 19

చదువువినునప్పుడు సమయానవ్రాయు
మదిగూడనస్థైర్య- హాయిగామెలఁగు. 20

పద్దెమువచనము- పఠియించునపుడు
తద్దయత్నింపుమ- ర్థముగ్రహింప. 21

పలుకర్థమెఱుఁగక- పలుకుమానవులు
చిలుకలపగిదిఁబ్ర- సిద్ధిబొందెదరు. 22

అర్థముగలబుక్కు- లాదినిగనకు
మర్థముబోధింప- నడుగుబోధకుని. 23

వాచకపాఠము- వల్లెవేయకుము
చూచిచదువుమువ- స్తులనారయుచునె. 24

వ్రాయుంగువేసెడి- స్లైములోబొమ్మ
సిరియొద్దనుంచుకొ- నిరచించుమెట్లు. 25

వ్రాఁతవ్రాసెడిపిల్ల- వాండ్రెప్పుడచ్చు
వ్రాతకురాల్గాంచి- వ్రాయుటమేలు. 26

ఎక్కాలెలెక్కలౌ- నెంచఁగాఁగనుక
లెక్కింపుగింజలౌ- లెక్కకుసరిగ. 27

బలపమ్ముతోనటు- పైబెన్సిలునను
గలముతోఁదుదవ్రాయఁ- గావ్రాతకుమరు. 28

బుద్ధిమాంద్యులుగూడఁ- బొందనౌవిద్య
బద్ధకింపకరోజు- బడికేగుచున్న. 29

మొదటకష్టముదోఁచు- బోధనీమదికిఁ
బిదపసులభమగు- వెఱపులేకున్న. 30

చిన్నప్పుడల్లరి- చేసెడివారి
కెన్నఁడుఁజదువురా- దించుకంతయును. 31

క్రొత్తబట్టకురంగు- కోమకొప్పఁబట్టు
నత్తెఱఁగునవిద్య- హత్తుబాలురకు. 32

బడిలోనఁజెప్పిన- పాఠంబులన్ని
కడుశ్రద్ధతోనేర్వఁ- గడఁగుబాలుండు. 33

తెలియనిసంగతిఁ- దెలుపగబోధ
కులఁబలుమారైనఁ-గోరంగవచ్చు. 34

నీతోడిబాలురు- నేర్చుపాఠాలఁ
బ్రీతితోఁజెప్పంగఁ- బ్రేమింపువాండ్రు. 35

విద్యాలయంబులో- విద్యబోధించు
నుద్యోగియానీగు- రూక్తులువినుము. 36

తనశ్రద్ధగురుబోధ- తండ్రిశ్రద్ధయును
ఘనవిద్యతనకబ్బఁ- గారణాలరయ. 37

చదివెడువానికి- శ్రద్ధయేయున్న
జదువువచ్చునొకరు- సదివింపకున్న. 38

విద్య. 6

విద్దనేర్వనివాఁడు- వృషభతుల్యుండు
విద్దనేర్చినవాఁడు- విబుధతుల్యుండు. 39

దానమిచ్చినఁగాని- తఱుఁగదొక్కింత
నానాటవర్ధిల్లు- నరులకువిద్య. 40

చక్కఁగాఁజూచినఁ- జదువొండుదక్క
తక్కినవుండవు- ధరణిలోమనకు. 41

బంగారుమొదలైన- భాగ్యంబులెల్ల
దొంగలచేతఁబో- వుచదువుమనకు. 42

ఇదిమంచియిదిచెడ్డ- యిదినిజమంచు
జదువెచెప్పునుజూడ- జనులకుధరణి. 43

చదువన, నీభాషఁ- జదివివ్రాయుటయు
విదితముగాలెక్క- వేయుటెసుమ్మి. 44

ధనము. 11

ధనమున్నజనులంత- దఱుఁజూతురెలమి
ధనముపోయినవారి- తలయెత్తిగనరు. 45

కానులేనినరుండు- కాసంతయేని
వాసినొందఁగలేఁడు- వంతలేగాని. 46

కులహీనుఁడైనను- గుణహీనుఁడైనఁ
గలిమికల్గినవాని- ఘనుఁడండ్రుజనులు. 47

పొట్టఁబోడువవిద్య- పొడసూపనట్టి
వట్టిమూర్ఖుఁడుగూడఁ- బరఁగుడబ్బున్న. 48

ధరలోనసౌఖ్యంబు- ధనముతోనుండుఁ
గరముఘనతబొంద గడియింపుడబ్బు. 49

పెక్కుమాటలిఁకేల పేదవాఁడవని
నిక్కట్లపాలౌచు- నెంతోదుఃఖించు. 50
పేదవానినిజూచి- పెండ్లాముసుతులు
నాదరింపరుపౌరు- లందఱిపలెనె. 51
ధనహీనుఁడేపని- దలఁచినఁగాని
కొనసాగదింతేనిఁ- గోరికల్మెండు. 52
నీచులుకడుపుల-నిండించుకొనఁగ
పాఁచిపనులఁజేసిబ్రదుకుటగనవె ? 53
ధనముసంపాదింపు- ధర్మంబుగాను
జనులబాధింపక- సన్మార్గవృత్తి 54
మంచిచెడ్డలమహా- మహుఁడు దేవుండు
గాంచుమనలనీడ- గాఁజేరియుండి. 55

సత్యము. 8

తనకెంతకష్టంబు- తగులనుండినను
జనుఁడనృతమునాడ- సమకట్టరాదు. 56
సత్యఫలంబెల్లఁ- జర్చింపఁదరమె
సత్యహరిశ్చంద్ర- చరితంబువినుము. 57
పెక్కుదానంబులఁ- బెఱిగెడుపుణ్య
మొక్కసత్యముతోడ- నొందంగవచ్చు. 58
ఆటలందైనను- హాస్యానికైన
మాటదప్పరుసుమ్మి- మహనీయగుణులు. 49
ధనముమానముపుత్ర- దారాదులెల్ల
నినుఁబోయునపుడైన- నిజమునేపలుకు. 60

ఇహపరంబుల సౌఖ్య- మెంతేని గలుగు
మహిసత్యవంతులై మనెడి వారలకు. 61
సత్యవాక్యనుండు- సకలధర్మములు
నిత్యసంతుష్టియు- నేర్పుతో(జూడు. 62
తేనెరుచి మాగు- తేటగా మేటి
మానవుల్ విడువరు- మహినిజవ్రతము. 63

ఆరోగ్యము. 20

ఆరోగ్యమును మించు నైశ్వర్య(మేది?
ధారుణీతలమున- దలపమర్త్యులకు 64
అన్ని సంపదలున్న- యతడు రోగమున
నున్నచో సౌఖ్యంబు- నొందునె యింత 65
కూలిచే బ్రదికెడి- కూలివాడైన
జాలసౌఖ్యము నొందు- జబ్బు లేకున్న. 66
ముదమొందుచుండును- ముష్టివాడయిన
గదవిహీనుండౌచు- గ్రాలుచునున్న 67
మానవులారోగ్య- మార్గంబు నెరిగి
మానక వర్తింప- మండ్రుదీర్ఘముగ 68
గాలినీరన్నంబు- గావలె మనకు
జాలశ్రద్ధగవాని- జర్చింపవలయు 69
చెడుగాలి(జెడునీటి(- జెడ్డవస్తువుల
నెడ(ద్రోయువారల, కేసౌఖ్యమరయ 70

మితముగా వేళకు- మెక్కుట మేలు
హితపదార్థాలంచు- నెక్కుడుదినక. 71
విషవాయువులచోట- విడియుటకంటె
విషభోజనమె మేలు- వేయిరెట్లవని. 72
నిర్మలోదకముల- నిత్యమ్ముగొనుము
చర్మశుద్ధికివాని- స్నానమొనర్చి. 73
రంగువాసనరుచి- రవ్వంత లేక
మంగళచిహ్నమై- మంచినీరుండు. 74
కుళ్లువస్తువులు చెడు- గొట్టువాయువును
కుళ్ళవే ? చెత్తయూ- కుంటనీటంబడిన. 75
పాగ, జంతులూపిరి- పుచ్చుటచేత
నగుచుండువిసముగా- ననిలంబుమాకు 86
ఎండదగులుచోట- నెపుడుమర్త్యాయు
వుండదు, జీవింబెంపొనరించునెండ, 77
ముఱికి వ్యాధులకెన్న- బుట్టిల్లుగాన
మాఱువకదానిని- మాపుమీ నెపుడు. 78
ఇంటిగోడలుసున్న- మేటేటబూయు
చుంటచేమర్త్యాయు- వుండదాయింట. 79
మలినవస్త్రాలతో- మసలువారలకు
కలుగును జాడ్యాలు. గరము బాధించు. 80
శాంతిక్షదిమశూచి -వ్యాపించు వేళ।
స్వాంతమదొక్కింత- జడియంజేటొదవు. 81

దేహపరిశ్రమ- దినము నొనరింప
దేహదార్ఢ్యము హెచ్చు- ధీబలంబెచ్చు. 82
అన్నము దినువెంట- నాఁకలి వేళ
నెన్నఁడు సేయరా- దేపరిశ్రమను. 83

బడితోఁట. 5

బడితోఁటలో నీవు- పనిచేయునపుడు
వడివడిఁ జేయుము- బలము మెండౌను. 84
బడితోఁటవలనలా- భంబేమిటన్న
బడిపిల్లలకు జ్ఞాన- బలములు హెచ్చు. 85
ప్రొద్దున బడికి వే- పోయి దోఁటఁగని
యెద్దిమార్పయ్యెనో- యెఱుఁగుమీ యరసి. 86
దినదినంబును దోఁట- దివిరి వీక్షింప
మనమునాటిన విత్తు- మార్పులు దెలియు. 87
ఏపయి రెపుడెట్లు- లిలవృద్ధిఁగనునొ
పాపలకుఁ దెలియు- బడితోఁటవలన. 88

గురువు 8

పెరుగుపాలనుబోసి- పెంచెడివారు
గురువిడు మేళ్ళను- గూర్పంగఁగలరె 89
ఉల్లమందుంచుకొ- మ్మొజ్జలాజ్ఞలను
జెల్లింపసమకట్టు- చేతనైనంత. 90
చెప్పినట్లొనరించు- శిష్యులకు గురు
లొప్పంగ బోధింప- నుంకించుచుంద్రు. 91

తల్లిదండ్రులిచ్చిన- ధనముతోఁ గూడ
కలిగిన గురువిచ్చు- కళతగ్గ దెపుడు. 92

తాను పుణ్యము సేయఁ- దగిన గురుండు
మానుగ దొరకును- మనుజున కిలను. 93

విజ్ఞానబోధమున- కర్వెల్లో మాతయు
విజ్ఞానబోధమునకు- వెలయాయఁగలదు. 94

కోపంబు చేసిన్ను- గురు వేమియన్న
పాపము నెనరని- నెమ్మదినెంచు. 95

సహాయమంబుల నెంటి- నెఱిఁగించు గురుని
ననహరిహారంబు నమ్రమొక్కు-- మతిభక్తితోడ. 96

రాజు. 2

జనులకుఁ గనిపించి- కాచు దేవుండు
మనుజేశుఁడేగాక- మహి నెవఁడుగలఁడు ! 97

తనబిడ్డలనుఁబోని- దయతోడ జనుల
గనుచక్రవర్తిని- గరముపూజించు. 98

దేవుడు. 2

నిను మేల్కొనునప్డు- నిద్రించునపుడు
మదిలోన దేవుని మఱవక కొలువు. 99

మంచిచెడ్డ లెఱుఁగు- మతినిచ్చినట్టి
కాంచనాంబరధరుఁ- గడుభక్తిఁ గొలువు. 100

సమాప్తము.

పిలరాయు రామా అండ్ కోవారి
స్వంత గ్రంథములు.

		రుఅపై
1	స్త్రీమనోజ్ఞభాస్కరము. స్త్రీలు ఉత్తరప్రత్యుత్తరములు వ్రాయువిధము.	0-6-0
2	శిశుతరగతి నాటకములకథలు (అచ్చువుడు) ...	0-1-6
3	మొదటితరగతి నాటకముల కథలు. డిటో ...	0-2-0
4	రెండవ తరగతి నాటకములకథలు. డిటో ...	0-2-6
5	మూడవ తరగతి నాటకములకథలు. డిటో ...	0-3-0
6	నాల్గవ తరగతి నాటకములకథలు. డిటో ...	0-4-0
7	సారంగధర నాటకము. ...	0-12-0
8	మృగముల డ్రాయింగుబుక్కు ...	0-2-0
9	పక్షుల డ్రాయింగుబుక్కు ...	0-2-0
10	ప్రభుభక్తి కీర్తనలు, పద్యములు (అచ్చువుడు) ...	0-1-0
11	సుదతీసునీతిశతకము—బాలికలకు తేలికగుపద్యములు.	0-1-3
12	తెనాలిరామలింగనివింతకథలు. ...	0-4-0
13	సివిక్సుమ్యాన్యుయల్. 3, 4 తరగతులకు (అచ్చువుడు)	0-4-0
14	శిశుతరగతికథలు. ...	0-1-0
15	మొదటితరగతికథలు. ...	0-1-0
16	రెండవతరగతికథలు. ...	0-1-0
17	మూడవతరగతికథలు. ...	0-1-0
18	నాల్గవతరగతికథలు. ...	0-1-0
19	శిశు, 1, 2, 3, 4 తరగతులకు ఒకటేకథలబుక్కు	0-4-0
20	నూతనకృష్ణాజిల్లాభూగోళము (అచ్చువుడు) ...	0-2-6
21	గణితబోధిని. ...	0-1-0
22	స్త్రీనీతిదర్పణము—బాలికలకు చక్కనినీతులు ...	0-0-6
23	నోటిలెక్కలు 1, 2, 3, 4 తరగతులకు. ...	0-4-0

24	నాల్గవతరగతి నోటిలెక్కలు, యుక్తిలెక్కలు.	0-3-0
25	వేంకటేశ్వరసాక్ష్యము. ...	0-0 6
26	తెలుగులెక్కలబుక్కు ...	0-3-0
27	నీతికథామంజరి (శిశు 1, 2, 3, 4 తరగతులకు)...	0-1-6
28	వ్యవహారబోధిని. అన్నివ్యవహారములను బోధించును.	0-4-0
29	కుమారశతకము. ...	0-1-0
30	తపాలనాటకము. ...	0-3-0
31	నూతనగంజాముజిల్లాభూగోళము. (అచ్చువుడు) ...	0-2-0
32	మూడవతరగతి కాన్వరశేషను. ...	0-3-0
33	నూతనవిశాఖపట్టణము జిల్లాభూగోళము (అచ్చువుడు)	0-2-0
34	పూర్వహైందవ స్త్రీలచరిత్రములు 1 వ భాగము.	0-4-0
	డిటో డిటో రెండవభాగము.	0-4-0
35	నూతనగోదావరిజిల్లాభూగోళము. (అచ్చువుడు) ...	0-2-6
36	శరీరసాధకములు. (డ్రిల్లుబుక్కు—బొమ్మలతో)...	0-8-0
37	కిండరుగార్టెనుడ్రిల్లు. (బొమ్మలతో) ...	0-4-0
38	నోటిలెక్కలు 1, 2, 3 తరగతులకు. ...	0-2-0
39	నాల్గవతరగతి కాన్వరశేషను. ...	0-4-0
40	నూతననెల్లూరుజిల్లాభూగోళము. (అచ్చువుడు)	0-2-6
41	నూతనగుంటూరుజిల్లాభూగోళము డిటో ...	0-2-6
42	మునసబుకరణము. (రివిన్యూ, సివిల్, క్రిమినల్)	0-0-9
43	జ్ఞానవతీవిలాపము. (వాతలువేయబడిన చిన్నదానిచరిత్రము)	0-0-6
44	భాషీయదండకము. అన్నిభాషలు హాస్యముగనుండును.	0-1-0
45	వేదాంతశిరోభూషణము ...	0-3-0
46	తమలపాకుపోకచక్కసంవాదము. ...	0-0-6
47	అల్లికోజియా నాటకము. ...	0-2-6

48	గయోపాఖ్యానము – నాటకము.	...	0-8-0
49	దైవకృప.	...	0-2-0
50	హిందూదేశచరిత్రకథలు. (మూడవతరగతికి)	...	0-2-0
51	నూతనఅనంతపురముజిల్లాభూగోళము డిటో	...	0-2-6
52	నూతనచిత్తూరుజిల్లాభూగోళము డిటో	...	0-2-6
53	సివిక్సుపాఠములు. 1, 2 తరగతులకు.	...	0-1-6
54	నూతనకర్నూలుజిల్లాభూగోళము.	...	0-2-6
55	సిలబసుకాన్వరశేషను. (నాల్గవతరగతికి)	...	0-4-0
56	ప్రథమపాఠశాలారోగ్యబోధిని.	...	0-3-0
57	కోడండ్లమీటింగు. (అత్తలనుగూర్చి)	...	0-2-0
58	గానలోలశతకము. [తిరుమలేశశతకమువలె]	...	0-1-0
59	వెంకటేశ్వరసాక్ష్యము	...	0-0-3
60	కర్తకర్మక్రియాబోధిని.	...	0-1-0
61	భాషాభాగప్రదీపిక.	...	0-1-0
62	శివభజనకీర్తనలు.	...	0-2-6
63	కాశీయాత్ర	...	0-5-0
64	మోక్షగుండరామాయణము (హరికథ.)	...	1-8-0
	డిటో కాలికోబైండు	...	2-0-0
65	బ్రహ్మోత్తరఖండము. (హరకథ)	...	1-0-0
66	ఎలిమెంటరీస్కూల్సిలబసు.	...	0-1-0
67	నూతనబళ్లారిజిల్లాభూగోళము.	...	0-2-0
68	నూతనకడపజిల్లాభూగోళము.	...	0-2-0
69	సత్యహరిశ్చంద్రనాటకము.	...	0-12-0
70	కుశలవనాటకము.	...	0-12-0
71	గుణితబోధిని (కఠినపదములను వ్రాయనేర్పునది)		0-2-0
72	సంస్కృత భాషాబోధిని	...	0-4-0
73	టెక్నికల్‌సబ్జక్ట్సు ఎలిమెంటరీగ్రేడుసిలబసు, పరీక్షప్రశ్నలు		0-2-0
74	అజీర్ణహరమంజరి.	...	0-4-0

అటెండెన్సురిజష్టరు	12	పేజీలు.	0-2-0
డిటో	24	డిటో	0-3-0
డిటో	33	పేజీలు	0-4-0
డిటో	48	డిటో	0-6-0
డిటో	56	డిటో	0-8-0
డిటో	80	డిటో	0-12-0
అడ్మిషనురిజష్టరు	12	పేజీలు	0-3-0
డిటో	24	డిటో	0-5-0
టీచరుఅటెండెన్సురిజష్టరు.	నెం 1		0-1-6
డిటో	నెం 2		0-2-0
డిటో	నెం 3		0-2-6
ప్రోగ్రెసు కాండక్టురిజష్టరు	50మంది బాలురకు		0-3-0
డిటో	100మంది బాలురకు		0-5-0
డిటో	150	డిటో	0-8-0
డిటో	200	డిటో	0-10-0
లీవింగుసర్టిఫికెట్టుబుక్కు	25	ఫారములు-డుపికేటుతో	0-4-0
డిటో	50	ఫారములు	0-8-0
అక్విటెన్సురోలు	12	పేజీలు	0-3-0
డిటో	24	పేజీలు	0-4-0
అడ్మిషను దరఖాస్తుఫారములు 100			0-6-0
నేచరుడైరీ	...		0-2-6
మంత్లీరిటరను ఫారములు 50 కి			0-4-0
ఫారెష్టు 2 వ నమోనా ఫారముల బుక్కు 1 కి 50 ఫారములు			0-8-0

ఈ పుస్తకములకు రూ 1 కి 0-2-0 లు కమీషను ఇవ్వబడును. పోస్టుకర్చులు కొనువారే భరించవలెను.

వలయువారు—రామా అండ్ కో,

హెడ్డాఫీసు-ఏలూరు, కృష్ణాజిల్లా.

బ్రాంచ్:—కగ్గపాడు, నెల్లూరుజిల్లా.